# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి / చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర / సంపుటి : 06 / సంచిక : 4 / నవంబర్ - 2018 / అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి / వెల : అమూల్యం


# కొత్త ఒరవడికి శ్రీకారం

## ఇక కీలకమైన శస్త్రచికిత్సలు సాకారం




## గుండె, ఊపిరితిత్తుల మార్పుకు శ్రీకారం చుట్టిన నారాయణ

### - గ్లెనిగల్స్ గ్లోబల్ హెల్త్‌సిటీ తో ఒప్పందం

వైద్య రంగంలో ఎప్పుడూ ముందుంటూ, వైద్య విజ్ఞానాన్ని, దానితోపాటు ఆధునిక వైద్యం, అత్యాధునిక పరికరాలు, నిష్ణాతులైన వైద్యులు కలిగి ఉండటంలో తమదైన ప్రత్యేకత చాటుకునే "నారాయణ" హాస్పిటల్ ఇప్పుడు గుండె మార్పిడి మరియు ఊపిరితిత్తుల మార్పిడికి శ్రీకారం చుట్టింది.

ధనవంతులకు మాత్రమే అందుబాటులో ఉండే గుండె మరియు ఊపిరితిత్తుల మార్పిడి శస్త్రచికిత్సలను ఇప్పుడు సామాన్యుడికి కూడా



అందుబాటులో ఉండే విధంగా నారాయణ హాస్పిటల్ ప్రణాళికలను తయారు చేసుకుంది. వైద్య రంగంలో మొదటిసారి కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను మన నెల్లూరులోనే చేసిన ఘనత కలిగిన నారాయణ హాస్పిటల్ ఇప్పుడు గుండె మరియు ఊపిరితిత్తుల మార్పిడిని కూడా నెల్లూరు నారాయణ హాస్పిటల్‌లోనే విజయవంతంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేసుకుంది.

వైద్య పరంగా ఏ కొంచెం తీవ్రత కనిపించినా వెంబడే చెన్నై లేదా హైదరాబాద్ వెళ్లడం, అమితమైన ఖర్చుతో బ్రతుకు భారంగా మారడం పరిపాటి అయిన ఈ రోజుల్లో, వైద్య సేవలలో ఆధునిక పరికరాలు సమకూర్చుకోవడంలో, అందరికి అందుబాటులో అత్యాధునిక వైద్యం అందించడంలో ప్రత్యేకతను కలిగిన హాస్పిటల్ "నారాయణ హాస్పిటల్" అని గుండె మార్పిడి అవసరమయిన రోగులు ఇకపై చెన్నై వెళ్లి చికిత్స చేయించుకోవడం అవసరం లేకుండా ఇక్కడే గుండె మరియు ఊపిరితిత్తుల మార్పిడిని అందరికి అందుబాటులో ఉండేవిధంగా చెన్నై నగరానికి చెందిన గ్లెనిగల్స్ గ్లోబల్ హెల్త్ సిటీతో అవగాహన ఒప్పందం ఏర్పరచుకున్నామని నారాయణ మెడికల్ కాలేజి హాస్పిటల్ కో-ఆర్డినేటర్ డా॥ సర్వేపల్లి విజయ్‌కుమార్ గారు తెలిపారు.

ఈ కార్యక్రమానికి గ్లెనిగల్స్ గ్లోబల్ హెల్త్ సిటీ నుండి వచ్చిన ప్రముఖ గుండె శస్త్రచికిత్స నిపుణులు డా॥సందీప్ అత్తావర్, డా॥గోవిన సుబ్రహ్మణ్యం గార్లు మాట్లాడుతూ ఇలాంటి చారిత్రాత్మకమైన ఒప్పందం వలన గుండె జబ్బు మరియు ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడే రోగులు చెన్నైలాంటి ప్రదేశాలకు వెళ్లకుండా, డబ్బు ఖర్చు చేసుకుని బాధపడకుండా ఆంధ్రప్రదేశ్‌లోనే మన నెల్లూరు నారాయణలోనే చికిత్సలు, శస్త్రచికిత్సలు చేయించుకోవచ్చునని, ఈ కార్యక్రమం ద్వారా చాలా మందికి ప్రాణదానం చేయవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్‌తో ఒప్పందం చేసుకునేందుకు గల కారణాలు వివరిస్తూ దక్షిణ భారతదేశంలో వైద్య వసతులు అద్భుతంగా కలిగిన హాస్పిటల్ అని, ఇక్కడ ఉన్న సౌకర్యాలకు, మా వైద్య బృందం యొక్క నైపుణ్యత కలిస్తే విజయవంతంగా గుండె మరియు ఊపిరితిత్తుల మార్పిడి చేసే వీలుంటుందని తెలిపారు.

ఇప్పటికే దాదాపు 135 హార్ట్ మరియు లంగ్ ట్రాన్స్‌ప్లాంట్స్ చేసిన ఘనత కలిగిన గ్లెనిగల్స్ గ్లోబల్ వైద్య బృందం ఎంతో అనుభవంతో ఎన్నో ప్రాణాలను కాపాడిందని, ఇలాంటి ఒప్పందం వలన నెల్లూరు మరియు పరిసర ప్రాంతాల ప్రజలు లబ్ధి పొందగలరని గ్లెనిగల్స్ గ్లోబల్ మార్కెటింగ్ హెడ్ భాస్కర్ రెడ్డి గారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నారాయణ మెడికల్ ఇనిస్టిట్యూట్స్ ప్రిన్సిపాల్ డా॥ జి.వీరనాగిరెడ్డి గారు మాట్లాడుతూ ఇది చారిత్రాత్మక ఒప్పందం అని, ఆధునికతను ఎప్పటికప్పుడు సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావడం 'నారాయణ' ప్రత్యేకత అని, నారాయణ యాజమాన్యం చొరవతో గుండె మరియు ఊపిరితిత్తుల మార్పిడిని నెల్లూరు ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావడం అభినందనీయం అన్నారు.

ఈ ఒప్పంద కార్యక్రమంలో నారాయణ హాస్పిటల్స్ CEO డా॥ ఎస్. సతీష్ కుమార్ గారు, అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ బిజురవీంద్రన్ గారు, కార్డియోథొరాసిక్ సర్జన్ డా॥ ధ్వారకానాథ్ గారు, కార్డియాక్ అనస్థిటిస్ట్ డా॥ హరీష్ కుమార్ గారు, గ్లెనిగల్స్ గ్లోబల్ హెల్త్ సిటీ తరపున డా॥ రవికుమార్, డా॥ అపర్ జిందాల్, డా॥ దత్తా గార్లు, నారాయణ ఏజీఎం భాస్కర్‌రెడ్డి గారు మరియు మార్కెటింగ్ హెడ్ కె. సత్యనారాయణ గార్లు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహితంగా ప్రాంగణం... పర్యావరణే ముఖ్యం...

### - ప్రొఫెసర్ రామమూర్తి

ప్లాస్టిక్ రహిత ప్రాంగణంగా నారాయణ వైద్య విద్యాసంస్థల ప్రాంగణం




రూపుదిద్దుకోనున్నదని, విజ్ఞాన్ యూనివర్శిటి ఛాన్సలర్ మరియు యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ మాజీ సభ్యులు అయిన ప్రొఫెసర్ రామమూర్తి గారు తెలిపారు. నారాయణ వైద్య విద్యాసంస్థల విద్యార్థులు మరియు సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జరిగిన అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ మరియు ప్లాస్టిక్ వ్యర్థాల వలన వాతావరణంలో కాలుష్యం మరియు క్యాన్సర్ వంటి అనారోగ్యాలకు అవకాశం ఉందన్నారు. నారాయణ విద్యార్థులు ప్రజలను చైతన్యం చేసే దిశగా అవగాహనా కార్యక్రమం చేపట్టడం అభినందనీయం అన్నారు.

నారాయణ వైద్య విద్యా సంస్థల కో-ఆర్డినేటర్ డా॥ సర్వేపల్లి విజయ్‌కుమార్ గారు మాట్లాడుతూ నారాయణ వైద్య విద్యాసంస్థలు పర్యావరణానికి పెద్ద పీట వేస్తూ, అత్యంత ప్రాముఖ్యతను ఇస్తుందన్నారు. 2018వ సంవత్సరంలో నారాయణ వైద్య విద్యాసంస్థలు రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక A.P గ్రీన్ అవార్డును సొంతం చేసుకుందన్నారు. ఇప్పుడు ప్లాస్టిక్ వ్యర్థాల ద్వారా కలుగు దుష్పరిణామాల గురించి ప్రజలను చైతన్యం చేసేందుకు అవగాహనా ర్యాలీ మరియు కరపత్రాల ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నామన్నారు.

ఈ అవగాహనా ర్యాలీలో విద్యార్థులు,




సిబ్బంది తోపాటు నారాయణ దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా॥ అజయ్ రెజినాల్డ్, అకడమిక్ డీన్ డా॥ ఎన్. శివకుమార్, నారాయణ మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా॥ జితేంద్ర, డా॥ భాస్కర్, ఆవుల మునిశంకర్, ఏఓ సందేష్ తదితరులు పాల్గొన్నారు.


2వ పేజీలో... మేలుచేసే ముందస్తు పరీక్షలు / కొత్తబలగం

3వ పేజీలో... తెలుసుకుందాం... / మీ కలల పంటకు.. ఊపిరి పోయండి...

4వ పేజీలో... స్పందన / 13వ గ్రాడ్యుయేషన్ డే

5వ పేజీలో... ప్రశ్నా - సమాధానం / హలో డాక్టర్

6వ పేజీలో... సంక్షిప్త సమాచారం

# మేలుచేసే ముందస్తు పరీక్షలు

## * ముందస్తు పరీక్షల ద్వారా గర్భకోశ వ్యాధులను నివారించవచ్చు

**– నారాయణ హాస్పిటల్ CEO డా॥ ఎస్. సతీష్ కుమార్**

ముందస్తు పరీక్షల ద్వారా గర్భకోశ వ్యాధులను మరియు గర్భాశయ క్యాన్సర్‌లను నివారించవచ్చునని నారాయణ హాస్పిటల్ CEO డా॥ ఎస్. సతీష్ కుమార్ అన్నారు. గురువారం నారాయణ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డా॥ సతీష్ మాట్లాడుతూ సరైన అవగాహన, ముందస్తు పరీక్షలు చేయించుకోనందువలన గర్భాశయ వ్యాధులు తీవ్రమవుతున్నాయన్నారు. గత వారం రోజులలో ఇద్దరు మహిళలకు జరిగిన శస్త్ర చికిత్స వివరాలను వెల్లడించారు.

వరదాయపాళెం, చిత్తూరు జిల్లాకు చెందిన కె.నాగభూషణమ్మ (40) అనే మహిళ కడుపులో తరచుగా నొప్పి వస్తుండటంతో స్థానికంగా వైద్యుని సంప్రదించగా అది సాధారణ కడుపు నొప్పిగా గ్రహించి మామూలు నొప్పి నివారణ మాత్రలు తీసుకుంటుండింది. కొంత కాలం తరువాత నొప్పి తీవ్రత ఎక్కువ కావడంతో, ఇలాంటి సమస్యలకు నెల్లూరులోని నారాయణ హాస్పిటల్‌లో ప్రముఖ వైద్యులున్నారని, ఎంతటి క్లిష్టమైన సమస్యకైనా సమర్ధంగా వైద్యం అందిస్తారని తమ బంధువుల సలహా మేరకు నారాయణ హాస్పిటల్‌లోని కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల చికిత్సా విభాగాధిపతి డా॥ కలికి హైమావతి గారిని సంప్రదించగా అవసరమైన పరీక్షలు నిర్వహించి సదరు మహిళకి అండాశయంలో పెద్ద గడ్డ ఉందని నిర్ధారించారు. గతంలో ఇలాంటి అరుదైన గడ్డలను అధిక బరువు గల గడ్డలను విజయవంతంగా తొలగించిన అనుభవం కలిగిన డా॥ హైమావతి గారి వద్ద ఆపరేషన్ చేయించుకుంటామని చెప్పగా ఆ మహిళ అండాశయంలో ఉన్న గడ్డను తొలగించడం జరిగింది. తొలగించిన గడ్డ 15 కేజీల బరువు ఉండడం విశేషం.

### మరో మహిళ :

నెల్లూరు జిల్లా సైదాపురం మండలానికి చెందిన కుంచం భవాని (29) అనే మహిళ అండాశయంలో ఏర్పడిన అతి పెద్ద గడ్డను కూడా విజయవంతంగా తొలగించారు. ఈ గడ్డ 12 కేజీల బరువు ఉండడం విశేషం. ఇలాంటి గడ్డలు అధిక బరువుతో ఏర్పడటం వల్ల మూత్ర నాళం స్థానభ్రంశం చెంది కొన్ని సమస్యలు ఏర్పడతాయని, ఆ గడ్డలకు ఆపరేషన్ నిర్వహించే సమయంలో మూత్ర నాళానికి గాయం అయ్యే ప్రమాదం ఉందని, ఇలాంటి గడ్డలు చాలా అరుదుగా ఏర్పడతాయని, చిన్న చిన్న ఇబ్బందులు, తరచుగా నొప్పి వస్తుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని, తగిన సాధారణ పరీక్షల ద్వారా ఇలాంటి ప్రమాదకర గడ్డలు లేదా కణతులను ముందస్తుగా గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవడం వలన ప్రాణాపాయ పరిస్థితుల నుండి కాపాడుకొవచ్చు.




ఇలాంటి ఆపరేషన్లు చేయడానికి తగు అనుభవం, పరికరాలు కలిగి ఉండడం వలన మా వైద్యులు విజయవంతంగా ఈ ఆపరేషన్ నిర్వహించారని, ఈ సందర్భంగా పై ఇద్దరి మహిళలకు విజయవంతంగా శస్త్రచికిత్సను నిర్వహించి, అతి పెద్ద గడ్డలను తొలగించి వారిని ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడినందుకు డా॥ కలికి హైమావతి గారిని మరియు వారి బృందాన్ని యాజమాన్యం తరపున CEO డా॥ ఎస్. సతీష్ గారు అభినందించారు.

### గర్భాశయ వ్యాధుల నిర్ధారణకు ఉచిత వైద్య శిబిరము :

అండాశయంలో గడ్డలు, గర్భసంచి సమస్యలు, గర్భసంచిలో గడ్డలు, స్త్రీ రోగ సమస్యలు గల వారికోసం నారాయణ హాస్పిటల్ గైనకాలజి విభాగం వారు ఈ నెల 25వ తేది నుంచి నవంబర్ 10వ తేది వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పాల్గొను వారికి గర్భాశయ వ్యాధులకు అవసరమయ్యే అల్ట్రాసౌండ్ స్కాన్, రక్త పరీక్షలు, డాక్టర్ కన్సల్టేషన్ ఉచితంగా అందించారు.

స్త్రీలలో ఏర్పడే ఇలాంటి ప్రమాదకర ఆరోగ్య సమస్యల ను ముందుగానే గుర్తించి వైద్యం చేయాలని, గర్భాశయం సమస్యలు, ఇతర స్త్రీ రోగ సమస్యలు, గర్భాశయంలో కణతులు ఉన్నవారు నారాయణ హాస్పిటల్ వారు అందిస్తున్న "నారాయణ ఆరోగ్యమస్తు పథకం" ద్వారా డాక్టరు కన్సల్టేషన్, సాధారణ రక్తపరీక్షలు, బెడ్ పై చేరేవారికి ఉచితంగా అడ్మిషన్, మందులు, ఆపరేషన్లు మరియు భోజనం ఉచితంగా అందిచడమే కాకుండా ఇలాంటి వ్యాధుల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించి, అందరూ ఈ ఉచిత వైద్య సేవలు ఉపయోగించుకుని ఆరోగ్యంగా ఉండాలని హాస్పిటల్ అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ బిజురవీంద్రన్ తెలిపారు.

కావున నెల్లూరు మరియు పరిసర ప్రాంతాల, స్త్రీలు ఈ శిబిరాన్ని ఉపయోగించుకొన్నట్లు హాస్పిటల్ AGM చౌకచెర్ల భాస్కర్‌రెడ్డి, మార్కెటింగ్ హెడ్ కె. సత్యనారాయణ గార్లు తెలిపారు.

# ఆరోగ్య సమస్యలపై జరిగిన అవగాహన సదస్సు




నెల్లూరు జిల్లా, వెంకటగిరి లో ఏపీఎస్పీ 9వ బెటాలియన్ వారికి నారాయణ హాస్పిటల్ వైద్యులచే వ్యాధుల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎండోక్రైనాలజిస్ట్ డా॥ టి. సునంద గారు మధుమేహం, థైరాయిడ్, అధిక బరువు, స్త్రీలలో మెనోపాజ్ సమస్యలు తదితర జబ్బుల గురించి అవగాహన కల్పించారు. జబ్బుల బారిన పడకుండా ఎటువంటి జీవనశైలిని అలవాటు చేసుకోవాలి, మధుమేహ వ్యాధిగ్రస్తులు మధుమేహాన్ని ఎలా నియంత్రణలో ఉంచుకోవాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు.






అలాగే నారాయణ హాస్పిటల్ న్యూరో సర్జన్ డా॥జి.విద్యాసాగర్ గారు మాట్లాడుతూ తలగాయాలు, మెదడు, వెన్నుపూస సమస్యల బారిన పడకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, సమస్యతో బాధపడే వారు ఎటవంటి చికిత్స తీసుకోవాలి అనే అంశాల పై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీ 9వ బెటాలియన్ కమాండర్ పాత్రుడు గారు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్త బలగం...!

వివిధ ప్రాంతాలనుండి పలు ఆరోగ్య సమస్యలతో వచ్చు వ్యాధి గ్రస్తులకు వైద్య చికిత్సలందించి ఆరోగ్యంగా జీవించేలా... మానసికంగా ఎదిగేలా సంసిద్ధం చేసే నిపుణులైన వైద్య బృందం నారాయణ సొంతం. అదే సంకల్పబలంతో మరెన్నో పరిపుష్టమైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్యవంతులుగా నిపిపేందుకు విచ్చేసిన వైద్య నిపుణులకు శుభాకాంక్షలు..



**డా॥ కె. వెంకట శివకృష్ణ**
అసిస్టెంట్ ప్రొఫెసర్
గుండె వ్యాధుల చికిత్సా విభాగం



**డా॥ షేక్ రెడ్డి బాషా సాహెబ్**
అసిస్టెంట్ ప్రొఫెసర్
గుండె వ్యాధుల చికిత్సా విభాగం



**డా॥ జి. భావన**
సీనియర్ రెసిడెంట్
జనరల్ మెడిసిన్ విభాగం



**డా॥ ఇ. స్వాతి**
సీనియర్ రెసిడెంట్
చిన్నపిల్లల వ్యాధుల చికిత్సా విభాగం



**డా॥ సి. ప్రేమ్‌దీప్**
సీనియర్ రెసిడెంట్
శ్వాసకోశ వ్యాధుల చికిత్సా విభాగం

# గుండె సమస్యలను ముందస్తుగా గుర్తించేందుకు 'నారాయణ' అందిస్తున్న ఒక ప్రత్యేక ప్యాకేజి

నారాయణ హాస్పిటల్, చింతారెడ్డిపాళెం, నెల్లూరు వారు గుండె వ్యాధుల చికిత్సా శిబిరంను సూపర్ స్పెషాలిటీ బ్లాక్ మొదటి అంతస్తులోని గుండె వ్యాధుల చికిత్సా విభాగంలో నిర్వహిస్తున్నారు

ఈ శిబిరంలో గుండె సమస్యలతో బాధపడే వారు, గుండె సమస్యలు రాకుండా జాగ్రత్త పడాలి అనుకునే వారు ఈ శిబిరంలో పాల్గొని తగిన సలహాలు, సూచనలు మరియు వైద్యం పొందగలరు. ఈ శిబిరం 15/11/2018 నుండి 30/11/2018 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది.

ఈ శిబిరంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి రూ॥2500/- విలువగల పరీక్షలు HB%, TC, DC, ESR, Serem total cholestrol, HDL, LDL, VLDL, Triglycerides, ఫాస్టింగ్ బ్లడ్ షుగర్, పోస్ట్ ప్రాండియల్ బ్లడ్ షుగర్, ECG, 2D-Echo, Sr.Creatinine కార్డియాలజిస్ట్ కన్సల్టేషన్, కార్డియోథొరాసిక్ సర్జన్ కన్సల్టేషన్ తో కలిపి కేవలం రూ॥599/- కే లభించును.

కావున నెల్లూరు మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఆరోగ్యవంతమైన జీవనం గడపాలని హాస్పిటల్ సీఈవో డా॥ ఎస్. సతీష్ గారు తెలిపారు. ఇలాంటి విలువైన ప్రత్యేక వైద్య సేవలు అందరికీ అందుబాటులో ఉంచి, ఆధునిక వైద్యం అందించడమే నారాయణ హాస్పిటల్ ధ్యేయమని, ఆరోగ్యశ్రీ, తెల్లరేషన్‌కార్డు మరియు ఇన్సూరెన్స్ కలిగిన వారికి క్యాష్‌లెస్ సదుపాయం కలదని హాస్పిటల్ మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డా॥ ప్రభాకర్ గారు తెలిపారు. కార్డియాలజి విభాగంలోని డాక్టర్లు డా॥ లక్ష్మీశ్రీనివాస్, డా॥ శివకృష్ణ, డా॥ రెడ్డి బాషా గార్లు మాట్లాడుతూ గుండె జబ్బులు ఉన్నవారికి, గుండె జబ్బులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అనుకునే వారికి ఈ శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందని, 12 గంటల ముందు నుండి ఎలాంటి ఆహారం, పానీయాలు తీసుకోరాదని, ఉదయం ఖాళీ కడుపుతో 8 గంటలలోపు హాస్పిటల్‌కు రావాలని, ఉదయం 8 గంటల తరువాత వచ్చిన వారికి మరుసటి రోజు అపాయింట్‌మెంట్ ఇవ్వబడునని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏజీఎం భాస్కర్‌రెడ్డి గారు, మార్కెటింగ్ హెడ్ కె. సత్యనారాయణ గారు తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరంలో పేరు నమోదు మరియు ఇతర వివరముల కొరకు 7331168830, 7995088671 నంబర్లను ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 4 గం॥ లోపు సంప్రదించాలని వారు తెలిపారు.



ఈ క్రింది జాగ్రత్తలతోనే సుమా...

తెలుసుకుందాం..!

# మీ నమ్మకాన్ని చిగురించనీయండి

## మీ కలల పంటకు ఊపిరి పోయండి...





డా॥ వి. సీతాలక్ష్మి
కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల చికిత్సా విభాగం
నారాయణ హాస్పిటల్

**నారు పోసిన వాడు నీరు పొయ్యడా..... అన్నది మనందరి నమ్మకం. గర్భం విషయంలో కూడా చాలామంది ఇలాగే అనుకుంటూ ఒకసారి గర్భం వస్తే చాలు... ఇక తర్వాత అంతా సజావుగానే జరిగిపోతుందని భావిస్తుంటారు. గర్భం విషయంలో మాత్రం అన్నిసార్లు ఇలాగే జరగాలనేం లేదు. పైగా గర్భం పోవటం.. గర్భం నిలబడకపోవటమన్నది మనందరం అనుకునేంత అరుదైన సమస్యేం కాదు. దాదాపు ప్రతి ఆరు గర్భాల్లో ఒకటైనా ఇలా అర్ధాంతరంగానే ముగిసిపోతుందని గణాంకాలు చెబుతున్నాయి. అందుకే చాలాకాలంగా వైద్యరంగం గర్భం పోవటం (మిస్ క్యారేజ్) పైన లోతుగా దృష్టి పెడుతుంది.**

కారణమేదైనా, గర్భం దాల్చిన తొలి వారాల్లోనే జరిగినా లేక ఆ తర్వాత జరిగినా.. అర్ధాంతరంగా గర్భం పోవటమన్నది మాత్రం మానసికంగా తీవ్ర వేదనను మిగిల్చే అంశం. గర్భం పోవటమన్నది చాలా రకాలుగా జరగొచ్చు. కొన్ని సార్లు ఉన్నట్టుండి మొత్తం పిండం పడిపోవచ్చు. కొన్నిసార్లు ముక్కలన్నీ బయటకు వెళ్లిపోయి గర్భ సంచి శుభ్రం కావటానికి వైద్య సహాయం కూడా తీసుకోవాల్సి రావచ్చు. ఇందుకోసం వైద్యులు మందులు ఇస్తారు. అవసరమైతే కొన్ని సార్లు మత్తు ఇచ్చి, చిన్న ఆపరేషన్ చేసి శుభ్రం చేయాల్సి రావచ్చు. అయితే ఒకసారి గర్భం పోయిందంటే మనసు నిండా ఎన్నో అనుమానాలు ముసురుకుంటాయి. మళ్లీ గర్భం వస్తుందా ? రాదా ? అసలు ఎందుకిలా జరిగింది ? ఒక వేళ వచ్చినా నిలబడుతుందా ? లేక మళ్లీ ఇలాగే అవుతుందా ? మళ్లీ గర్భం కోసం ఎప్పుడు ప్రయత్నించొచ్చు ? ఇలాంటి సందేహాలు అనంతం.

### గర్భం ఎందుకు పోతుంది?

తొలివారాల్లో పోవటానికి చాలా వరకూ జన్యుపరమైన లోపమే కారణం కావచ్చు. దీన్నో రకంగా జన్యువరమైన పొరపాటు అనుకోవచ్చు. ఇది చాలా వరకూ ఆ గర్భానికి సంబంధించినదే కాబట్టి మళ్లీ ఇలా జరగకపోవచ్చు కూడా. అయితే గర్భిణి వయసు పెరుగుతున్న కొద్దీ.... 35 ఏళ్లు పైబడితే ఇటుంటి జన్యుపరమైన పొరపాట్లకు ఆస్కారం ఎక్కువ. కాబట్టి 35 ఏళ్లు పైబడిన గర్భిణులకు గర్భం పోయే ముప్పు కాస్త ఎక్కువ ఉంటుందని గుర్తించాలి. అలాగే గర్భిణులు పొగతాగినా, మద్యం తాగినా, అలాగే అధిక బరువు ఉన్నా, గర్భాశయంలో నిర్మాణపరంగా ఏవైనా లోపాలున్నా, లేక గర్భాశయ ముఖద్వారం (సర్విక్స్) బలహీనంగా ఉన్నా, దీర్ఘకాలిక వ్యాధులేవైనా ఉన్నా, మధుమేహం, థైరాయిడ్ ఉండి అది అదుపు తప్పినా, ఇటువంటి సందర్భాల్లో కూడా గర్భం నిలబడకుండా మధ్యలోనే పోయే ముప్పు కాస్త ఎక్కువగా ఉంటుంది.

### ఇవేవీ కాదు :

గర్భం పోతే తామేదో తప్పు చేశామనీ, అందుకే ఇలా జరిగిందని చాలమంది తమను తాము నిందించుకుంటుంటారు. ముఖ్యంగా బరువులు ఎత్తటం వల్లనో, పని ఎక్కువగా చెయ్యటం వల్లనో, మలబద్ధకంగా ఉంటే బలంగా ముక్కటం వల్లనో, మానసిక ఒత్తిడికి లోనవ్వటం వల్లనో, శృంగారంలో పాల్గొనటం వల్లనో, లేకపోతే ఏవో తినకూడనివి తినటం వల్లనో ఇలా జరిగిందని తమలో తాము మధనపడుతుంటారు. కానీ ఇవేవీ గర్భస్రావానికి చెప్పుకోదగిన కారణాలు కావు. ఇటువంటి అపోహలను మనసులో పెట్టుకుని ఎక్కువగా మధనపడాల్సిన పనిలేదు. వైద్యులు కూడా వరసగా రెండుమూడు దఫాలుగా గర్భం పోతుంటేనే కారణం ఏమిటన్నది తెలుసుకునేందుకు ప్రత్యేక పరీక్షల వంటివి చేయిస్తారు.

### ఏది కాదు... ఏది అవును?

గర్భం దాల్చిన తొలి 12 వారాల్లో కొద్దికొద్దిగా, ఎప్పుడన్నా ఎరుపు (Spotting) కనబడటం సహజం. దానర్ధం గర్భం పోతుందనేం కాదు. సాధారణంగా ఈ సమయంలో వీరికి నొప్పి ఉండదు. దీన్నే 'థ్రెటెన్డ్ మిస్ క్యారేజ్' అంటారు. వీరిలో చాలామందికి మెల్లగా స్రావం ఆగిపోతుంది, లోపల బిడ్డ కూడా ఆరోగ్యంగానే పెరుగుతుంది. చాలా కొద్దిమందిలో మాత్రమే ఇది గర్భం పోయే వరకూ వెళుతుంది.

### గర్భం పోతుంటే లక్షణాలేమిటి?

పొత్తికడుపులో తెరలుతెరలుగా నొప్పి, యోని నుంచి రక్త స్రావం.. గర్భం పోయేటప్పుడు కనబడే సాధారణ లక్షణాలివి. క్రమేపి యోని నుంచి ఎర్రటి రక్తపు గడ్డల్లా కణజాలం ముక్కల వంటివి బయటకు రావచ్చు. దీనర్ధం గర్భం పోయిందనే. నొప్పి దీని ప్రత్యేక లక్షణం. కొంతమంది గర్భిణులకు చిత్రంగా... నొప్పి, స్రావం వంటి లక్షణాలేవీ ఉండవు. లోపల బిడ్డ పెరుగుదల ఆగిపోతుంది, లేదా చనిపోతుంది. అయినా లోపలే ఉండిపోతుంది. ఉన్నట్టుండి వేవిళ్లు ఆగిపోవడం, రొమ్ముల్లో సలపరింత తగ్గిపోవడం వంటి లక్షణాలు మాత్రమే ఉండొచ్చు. వీరి విషయంలో చాలాసార్లు వైద్యులు పరీక్షించే వరకూ కూడా గర్భం పోయిన విషయం బయటపడదు (దీన్నే వైద్యులు 'మిస్డ్ మిస్క్యారేజ్' అంటుంటారు.) ఇటువంటి పరిస్థితుల్లో అత్యవసరంగా వైద్యుని సంప్రదించి వారికి కొయాగిలేషన్ ప్రొఫైల్ చేయాల్సి వుంటుంది. కొంత మందిలో కొద్దిగా ఎరుపు లేదా నల్లటి రక్తపు గడ్డలు కనబడి కడుపునొప్పి మాత్రం చాలా తీవ్రంగా, ముఖ్యంగా ఒకవైపు నొప్పి ఎక్కువగా ఉండొచ్చు. ఇది తప్పకుండా వైద్యుల దృష్టికి తీసుకెళ్లాల్సిన పరిస్థితి. వీరికి పిండం గర్భసంచిలో కాకుండా ఫలోపియన్ ట్యూబుల్లో పెరుగుతూ (ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ) అద చిట్లిపోయిందేమో చూడటం చాలా అవసరం. వీరికి అత్యవసరంగా ఆపరేషన్ చేయాల్సిన అవసరం కూడా రావచ్చు.

### ఆసుపత్రికి వెళ్లాలా ?

గర్భం దాల్చిన తర్వాత ఏ రూపంలో రుతుస్రావం కనబడినా తప్పకుండా వైద్యుల దృష్టికి తీసుకువెళ్లటం అవసరం. ఎందుకంటే రుతుస్రావం కనబడటానికి గర్భం పోవటం ఒక్కటే కారణం కానవసరం లేదు. అందుకే వైద్యులు అల్ట్రాసౌండ్ స్కానింగ్ వంటివి చేసి కారణం ఏమిటన్నది నిర్ధారిస్తారు. స్కానింగులో పిండం గుండె కొట్టుకుంటొందంటే చాలా వరకూ గర్భస్రావం కాదనే అర్ధం. గుండె కొట్టుకోవటం ఆగిపోతే గర్భం పోయిందని అర్ధం. ఒకవేళ స్కానింగ్‌లో ఇంత స్పష్టంగా తెలియకపోతే ఒకటి రెండు వారాల తర్వాత మళ్లీ స్కానింగ్‌కు రమ్మని చెబుతారు. గర్భం పోయిందని నిర్ధారణ అయ్యి.... ఇతరత్రా సమస్యలేవీ లేకపోతే చాలామందికి ముక్కలవీ కొద్దిరోజుల్లో సహజంగానే రుతుస్రావంతో కలసి బయటకు వెళ్లిపోయి మెల్లగా రుతస్రావం ఆగిపోతుంది. దీనికి 14 రోజుల వరకూ పట్టొచ్చు. సమస్యలేమైనా ఉంటే మాత్రం వైద్యులు ఇలా సహజంగా అదే వెళ్లిపోతుందని వదిలెయ్యకుండా చికిత్సా మార్గాలను సూచిస్తారు. ముఖ్యంగా ముక్కలన్నీ శుభ్రంగా బయటకు వెళ్లిపోవటానికి మందులు సూచిస్తారు. కొద్దిరోజుల్లో రక్తస్రావం ఆగకపోయినా, మరీ ఎక్కువ అవుతున్నా వైద్యులు చిన్న ఆపరేషన్ సూచించొచ్చు. మందులు కుదరకపోయినా, లేక మందులతో సరిగా అవ్వకపోయినా అప్పుడు వైద్యులు కొద్దిగా మత్తు ఇచ్చి గర్భాశయ ముఖద్వారాన్ని వెడల్పు చేసి, మిగిలిపోయిన ముక్కల వంటి వాటన్నింటినీ బయటకు తీసేస్తారు. దీంతో సమస్య సర్దుకుంటుంది. దీని తర్వాత జ్వరం వచ్చినా, లేక దుర్వాసనతో స్రవాలు వస్తున్నా, పొత్తికడుపులో నొప్పి వస్తున్నా ఇన్ఫెక్షన్ వచ్చిందేమోనని అనుమానించి వైద్యులకు చూపించుకోవటం చాలా అవసరం.



### తరచూ పోతుంటే ?

మొదటి 23 వారాల్లోపే గర్భం పోతుండటం, ఇలా వరసగా మూడుసార్లకంటే ఎక్కువగా జరిగితే దాన్ని వైద్యులు 'రికరెంట్ మిస్‌క్యారేజ్' అంటారు. ఇది మానసికంగా ఎంతో వేదన మిగిల్చే పరిస్థితి. దాదాపు వందమందిలో ఒక్కరికి ఇలా జరుగుతుంటుంది. వీరిలో ప్రత్యేకమైన సమ్యసలేమైనా ఉన్నాయా ? అని వైద్యులు లోతుగా పరీక్షిస్తారు. ఇందుకోసం కొన్ని రక్తపరీక్షలు, క్రోమోజోముల పరీక్షలు, అల్ట్రాసౌండ్ వంటివి చేయిస్తారు. మరీ అవసరమైతే హిస్టెరోస్కోపి, సోనోహిస్టెరోగ్రామ్ వంటివి చేయిస్తారు. వయసు ఎక్కువగా ఉండటంతో పాటు గతంలో గర్భాలు ఎన్ని ఎక్కువసార్లు పోతే... మళ్లీ పోయే రిస్కు అంత ఎక్కువగా ఉంటుంది. వైద్యులు జన్యుపరమైన లోపాల వంటివన్నీ చూస్తారు. అలాగే గర్భాశయ నిర్మాణం ఎలా ఉందన్నదీ పరిశీలిస్తారు. సాధారణంగా గార్భశయ ముఖద్వారం (సర్విక్స్) గర్భం పూర్తయ్యే వరకూ బిగువుగా ఉండాలి. కానీ కొద్దిమందిలో ఇది మధ్యలోనే బిగువు సడలిపోయి 4-6 నెలల మధ్యే గర్భం పోయేలా చేస్తుంది. వీరిని అల్ట్రాసౌండ్ పరీక్షల్లో ముందుగానే గుర్తించొచ్చు. ఇలాంటి వారికి వైద్యులు ముందస్తు జాగ్రత్తగా సర్విక్స్‌కు ఒక కుట్టు వేస్తారు. కొన్ని సార్లు కణితలు గర్భసంచి ముఖద్వారం దగ్గర లేదా లోపల కాని చిన్నపాటి కణితలువున్నా గర్భం నిలబడకపోయే అవకాశం వుండొచ్చు. అండాశయాల్లో నీటితిత్తులు (పాలి సిస్టిక్ ఓవరీ) సమస్య ఉన్న వారికి హార్మోన్లు అస్తవ్యస్తమై గర్భం పోవచ్చున్న భావన ఉంది గానీ పాలిసిస్టిక్ సమస్య వల్లే ఇలా జరుగుతుందని చెప్పేందుకు ప్రత్యేక అధారాలేవీ లేవు. ఒక్కోసారి భార్యాభర్తల మధ్య ఇమ్యునలాజికల్ సమస్య వలన కూడా జరగవచ్చు. అవసరాన్ని బట్టి వైద్యులు వీరికి హార్మోన్ చికిత్సలు అందిస్తారు. తరచూ గర్భాలు పోతున్న వారిలో 15% మందికి 'యాంటీ ఫాస్ఫోలిపిడ్ యాంటీబాడీ' లనేవి ఉంటాయి వీటివల్ల గర్భం నిలబడే అవకాశాలు తక్కువ. వీరికి వైద్యులు పరిస్థితిని బట్టి రకరకాల చికిత్సా విధానాలు సూచిస్తారు. తరచూ గర్భస్రావాలు ఎందుకు అవుతున్నాయన్నది అందరి విషయంలోనూ ఇదమిత్థంగా గుర్తించడం కష్టం కావచ్చు. ఒకవేళ గుర్తిచలేకపోయినా దిగులుపడాల్సినదేమిలేదు. ఎందుకంటే ఏ కారణము తెలియకుండా తరచూ గర్భస్రావాలు అవుతున్న 60-70 శాతం మంది కూడా... ఆ తర్వాత చక్కగా గర్భందాల్చి, పండంటి బిడ్డలను కంటున్నట్టు. స్పష్టంగా గుర్తించారు. కాబట్టి బెంబేలు పడిపోవాల్సిందేమీ లేదు, ఆశావహంగా ఉండటం ముఖ్యం.

***

# మేరా అచ్చా జీవన్‌కా సాత్

## మా ఔర్ బచ్చోంకో బచానేవాలే భగవాన్ ఏ డాక్టర్ హై



Md. జైబా ఫర్హానా అను నేను నా కాన్పు విషయంలో తలెత్తిన ఆరోగ్య సమస్యల గురించి మీతో కొన్ని విషయాలు పంచుకోవాలి అనుకుంటున్నాను. నేను గర్భందాల్చిన సమయం నుండి 8వ నెల వచ్చే వరకూ నెల్లూరు పొగతోటలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో క్రమం తప్పకుండా నెలవారీ పరీక్షలు చేయించుకుంటూ చికిత్స తీసుకుంటున్నాను. 8వ నెల వచ్చిన తరువాత ఒక రోజు రాత్రి అస్మాత్తుగా గర్భస్రావం జరుగుతుందేమో అన్నంతగా నాకు రక్తస్రావము జరిగింది. నేను అదే రోజు రాత్రి పోగతోటలోని ఆ హాస్పిటల్‌కు వెళ్ళి డాక్టరును కలిసాను. ఆ డాక్టరు గారు పరీక్షించి గర్భాశయంలో గల మాయు గర్భాశయపు ముఖద్వారం దగ్గరకు అడ్డుగా వచ్చి రక్తస్రావము కావడం జరిగిందని, అంతే కాకుండా బిడ్డ కాన్పు అయ్యేందుకు కూడా అవరోధం ఏర్పడిందని తెలిపారు. ఇది చాలా కష్టతరమైన కాన్పుగా ఉంటుందని, అందుకు అవసరమైన వసతులు వారి హాస్పిటల్‌లో లేవని, మీరు వేరే ఆసుపత్రిలో సంప్రదించి వైద్యం తీసుకోమని సలహా ఇచ్చారు. వారి సలహా మేరకు నేను నెల్లూరులో ఉన్నటువంటి ప్రతిష్టాత్మకమైన హాస్పిటల్‌గా పేరొందిన నారాయణ మెడికల్ కాలేజి హాస్పిటల్ లో అయితే నాకు అన్ని వసతులు (NICU, Blood Bank, నిపుణులైన వైద్య బృందం, టెక్నీషియన్లు) ఉంటాయని వెంటనే నారాయణ మెడికల్ కాలేజి హాస్పిటల్ లోని కాన్పులు మరియు గర్భకోశ వ్యాధుల చికిత్సా విభాగంలోని డా॥ సీతాలక్ష్మి గారిని సంప్రదించడం జరిగింది. డాక్టరు గారు నన్ను పరీక్షించి, గర్భాశయంలో ఉండేటటువంటి మాయ స్టేజ్-4 దశలో ఉండి, బిడ్డ ప్రసవానికి అవరోధంగా ఏర్పడిందని తెలిపి, అందుకు తగిన వైద్య చికిత్సలు నిర్వహించారు. 2018 జూలై నెల 12వ తేదిన నేను సిజేరియన్ ఆపరేషన్ ద్వారా బిడ్డకు జన్మనిచ్చాను.

ఈ నా యొక్క హాస్పిటల్ అనుభవం ఒకసారి గుర్తు చేసుకున్నట్లయితే డా॥ సీతాలక్ష్మి గారు నాలో ఎంతో ధైర్యాన్ని నింపి, చిరు నవ్వుతో నా యొక్క బాధను తీసివేసేది. ఆపరేషన్ థియేటర్‌కు నేను వెళ్లేటప్పుడు చాలా భయంతో వెళ్లాను, అయితే ఆపరేషన్ థియేటర్లోని ప్రతి ఒక్కరూ సర్జన్స్, మత్తు డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, ఓ.టి టెక్నీషియన్లు అందరూ కూడా ఎంతో శ్రద్ధగా నన్ను గమనించి, నాకు ధైర్యం చెబుతూ ఆపరేషన్ సక్సెస్‌ఫుల్ గా జరగడానికి నాలో చాలా మనోధైర్యాన్ని నింపారు. అయితే నేను మొదటగా బయపడినట్లుగా రక్తము ఎక్కిస్తారేమో, నాకు ఆపరేషన్ ఎలా జరుగుతుందో అనే చింత లేకుండా నేను చక్కటి బిడ్డకు జన్మనిచ్చేందుకు తోడ్పడ్డారు.

నేను ప్రసవించిన తరువాత పురిటి పిల్లల వైద్య నిపుణులు డా॥ గోకుల్ కృష్ణన్ గారు కూడా మా పాపను పరీక్షించి 3 కేజీల బరువు తో పాప ఎటువంటి రుగ్మతలు లేకుండా ఆరోగ్యంగా ఉందని మాకు ధైర్యం చెప్పారు.

నాకు మెరుగైన వైద్య చికిత్సలు అందించిన డా॥ సీతాలక్ష్మి గారికి, అందుకు సహాయపడిన వారి బృందానికి, పురిటి పిల్లల వైద్యులు డా॥ గోకుల్ కృష్ణన్ గారికి, ఆపరేషన్ సమయంలో మత్తు ఇచ్చిన మత్తు వైద్యులకు, చికిత్స సమయంలో సహాయ పడిన నర్సులకు, ఓ.టి టెక్నీషియన్లకు నా ధన్యవాదములు, ఇన్ని వసతులతో కూడిన హాస్పిటల్ ఈ ప్రాంతంలో స్థాపించి పేద, ధనిక అనే తేడా లేకుండా 'నారాయణ మాతృ సేవాపథకం' ద్వారా సేవలందిస్తున్న నారాయణ యాజమాన్యానికి నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

# నారాయణ హాస్పిటల్‌లో మెదడులో క్లిష్టమైన ఎన్యురిజంకు శస్త్రచికిత్స

### నారాయణ హాస్పిటల్ లోని న్యూరోసర్జరీ విభాగం డాక్టర్ల ఘనత

అనంతపురం జిల్లా, చుక్కలూరుకు చెందిన ఆదిలక్ష్మీ (69) అనే మహిళ నాలుగు నెలల క్రితం అకస్మాత్తుగా ఎడమ కన్ను మూసుకుపోవడంతో కంటి డాక్టర్లను సంప్రదించగా వారు మెరుగైన చికిత్స నిమిత్తం నారాయణ న్యూరోసర్జరీ విభాగానికి పంపినారు.

నారాయణ ఆసుపత్రిలోని ప్రముఖ న్యూరోసర్జన్ డా॥ సాయి కిరణ్ ఆమెకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, మెదడు యొక్క రక్తనాళాలలో రెండు వైపుల ఎన్యురిజంలు (బైలేటరల్ పీకామ్ ఎన్యురిజం) ఉన్నట్లు, ఎడమ వైపు రక్త నాళంలో ఏర్పడిన ఎన్యురిజం వలన ఎడమ కంటి నరం మీద ఒత్తిడి కారణంగా కన్ను మూసుకుపోయినట్లు గా నిర్ధారించి, విజయవంతంగా శస్త్రచికిత్స చేసి ఆ ఎన్యురిజంలను క్లిప్ చేశారు. విజయవంతంగా నిర్వహించడం వెనుక నిష్ణాతులైన మరియు అనుభవజ్ఞులైన న్యూరోసర్జరీ డాక్టర్ల బృందం (డా॥ అమిత్ అగర్వాల్, డా॥ విద్యాసాగర్, డా॥ వి.ఎ. కిరణ్‌కుమార్) మరియు న్యూరో అనస్థీషియా డాక్టర్ల బృందం (డా॥ ముషాహిద, డా॥ అనిల్) కృషి ఉందని తెలిపారు.

సీఈవో డా॥ ఎస్. సతీష్ కుమార్ మాట్లాడుతూ ఈ పేషంట్‌కి క్లిష్టమైన శస్త్రచికిత్సను డా॥ ఎన్‌టిఆర్ ఆరోగ్యసేవా పథకం ద్వారా పూర్తిగా ఉచితంగా అందించడం జరిగిందని, ఈ ప్రాంత ప్రజలు ఎన్యురిజం క్లిప్పింగ్ వంటి ఖరీదైన మెదడు ఆపరేషన్‌ల కోసం ఇంతకు ముందు చెన్నై, హైదరాబాద్ వంటి మహా నగరాలకు వెళ్లవలసి వచ్చేదని, ఇలాంటి క్లిష్టమైన శస్త్రచికత్సకు లక్షల్లో ఖర్చు అవుతుందని, ఇలాంటి ప్రపంచ స్థాయి వైద్యసేవలు నెల్లూరు



మరియు చుట్టుపక్కల జిల్లాల ప్రజలందరికీ అందించాలన్న సంకల్పంతో అత్యంత ఖరీదైన అధునాతన వైద్య పరికరాలను న్యూరోసర్జరీ విభాగంలో అందుబాటులో ఉంచామని, అనుభవజ్ఞులైన డాక్టర్ల బృందం నారాయణ లో ఉన్నందున ఇటువంటి క్లిష్టమైన ఆపరేషన్లకు మెట్రోపాలిటన్ నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు.

ఈ సందర్భంగా డా॥ సాయికిరణ్ మాట్లాడుతూ ఈ ఎన్యురిజంలు కంటి నరమునకు దగ్గర గా ఉన్నట్లు, శస్త్రచికిత్సకు కంటి నరం దగ్గర ఉన్న ఎముకను తొలగించవలసి వస్తుందని, ఈ ఎముకను సాధారణ పద్ధతిలో డ్రిల్ చేసి తొలగించిన కంటి చూపు మందగించే అవకాశం ఉండడంతో




లిమిటెడ్ డ్రిల్ టెక్నిక్ అనే అధునాతన పద్ధతిలో కంటి చూపుకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎముకను తొలగించి, విజయవంతంగా రెండు వైపుల శస్త్రచికిత్సను నిర్వహించడం జరిగిందని, శస్త్రచికిత్స అనంతరం పేషంట్ పూర్తిగా కోలుకున్నారని తెలిపారు. హై ఎండ్ ఆపరేటివ్ మైక్రోస్కోప్ (Leica OH6) , న్యూరో వ్యాస్కులార్ డాప్లర్ వంటి అధునాతన పరికరాలు నారాయణ హాస్పిటల్‌లో అందుబాటులో ఉండడం వలన ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించగలిగామని, ఈ శస్త్రచికిత్స

ఈ కార్యక్రమంలో సీఈవో డా॥ ఎస్. సతీష్ కుమార్ గారు, మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డా॥ ప్రభాకర్ గారు, అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ బిజురవీంద్రన్ గారు, న్యూరోసర్జరీ డాక్టర్లు డా॥ సాయి కిరణ్, డా॥ అమిత్ అగర్వాల్, డా॥ వి.ఎ. కిరణ్‌కుమార్, మరియు ఏజీఎం భాస్కర్ రెడ్డి, మార్కెటింగ్ హెడ్ కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ దంత వైద్య కళాశాలలో 13వ గ్రాడ్యుయేషన్ డే

## విలువలతో కూడిన వైద్యసేవలు అందించాలి

**- డా॥ మోహన్ శంకర్ శివప్రకాశం**

విలువలతో కూడిన వైద్యం సమాజానికి అవసరమని చెన్నై ఐఐటి కళాశాలకు చెందిన డా॥ మోహన్ శంకర్ శివప్రకాశం పేర్కొన్నారు. నారాయణ దంత వైద్య కళాశాలలో 13వ డెంటల్ గ్రాడ్యుయేషన్ డే జరిగింది. ముఖ్య అతిధిగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలంటే సమగ్ర బోధన విధానం అవసరమన్నారు. సమాజ విజ్ఞానం పై అవగాహన కలిగించాలన్నారు. నారాయణ దంత వైద్య కళాశాలలో చదివిన దంత వైద్య విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు. అనంతరం 90 మంది పట్టభద్రులైన విద్యార్థులకు పట్టాలు పంపిణీ చేశారు. డా॥లక్ష్మీప్రసన్న, డా॥ జోషిత ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులుగా బహుమతులు అందుకున్నారు. అనంతరం పట్టాలు అందుకున్న విద్యార్థులు అత్యుత్తమ వైద్యసేవలు అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా॥ అజయ్ రెజినాల్డ్ గారు, నారాయణ వైద్య విద్యాసంస్థల డైరెక్టర్ డా॥ జి. సుబ్రమణ్యం గారు, నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. వీరనాగిరెడ్డి గారు, నారాయణ హాస్పిటల్ సీఈవో డా॥ ఎస్. సతీష్ కుమార్ గారు అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.









# నీ రీప్లేస్‌మెంట్ సర్జరీ గురించి అపోహలు - నిజాలు

ప్రశ్న - సమాధానం

**అపోహ :** మధుమేహం, హైబీపి ఉన్న రోగులు నీ రీప్లేస్‌మెంట్ చేయించుకోకూడదు.


**నిజం :** ఇది వాస్తవం కాదు, అవి గనుక నియంత్రణలో ఉంటే మధుమేహం, హైబీపి ఉన్న రోగులకు కూడా నీరీప్లేస్‌మెంట్ సర్జరీ చేయవచ్చు.

**అపోహ :** నీ రీప్లేస్‌మెంట్ విధానం విఫలమైంది.

**నిజం :** టోటల్ నీ రీప్లేస్‌మెంట్ ఎంతో విజయవంతమైన ఆపరేషన్.

**అపోహ :** రీప్లేస్‌మెంట్ తరువాత మోకాలు వంగడం లేదు.

**నిజం :** ఇది పూర్తిగా అసత్యం. మోకాలు వంగడం అనేది సర్జరీ నాణ్యం, పోస్ట్ ఆపరేటివ్ రిహాబిలిటేషన్ పైఆధారపడి ఉంటుంది, ఆపరేషన్ అనంతరం ఫిజియోథెరపీని పేషంట్ తీసుకోవడం పై ఇది ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. ఆపరేషన్ అనంతరం మోకాలి సరళత్వం (ఫ్లెక్సియన్-వంగడం) అనేది ఆపరేషన్‌కు ముందు నాటి సరళత్వం పై కూడా ఆధారపడి ఉంటుంది. ఒక రోగి ఆపరేషన్‌కు ముందు 110 డిగ్రీల సరళత్వం పొందే అవకాశం ఉంది. చాలా మంది పేషంట్లు గతంలో తాము కలిగి ఉన్న సరళత్వం కంటే ఎక్కువగా సరళత్వాన్ని పొందిన దాఖలాలు ఉన్నాయి.




**అపోహ :** నీ రీప్లేస్‌మెంట్ అనంతరం నమాజు లేదా పూజ చేసుకోవడం సాధ్యం కాదు.

**నిజం :** నేలపై కుర్చొని ప్రార్ధన చేసుకునేందుకు కట్టుబడి ఉండే వారు ఆవిధంగా చేసుకోవడం సాధ్యమే... సురక్షిత ఎత్తులో వంపు వీలయ్యే విధంగా సర్జన్ నిర్దిష్ట ఎత్తు గల ఫ్లెక్స్ ఇంప్లాంట్స్‌ను నిర్ణయించే అవకాశం ఉంది. ఆ విధంగా నేలపై కూర్చుని నమాజు లేదా పూజ చేసుకోవచ్చును.

**అపోహ :** నీ రీప్లేస్‌మెంట్ తరువాత నేలపై కూర్చోవడం సాధ్యం కాదు.

**నిజం :** ఇది సర్జరీ నాణ్యం, పేషంట్ పరిస్థితి పై ఆధారపడి ఉంటుంది. కూర్చోవడం తప్పకుండా సాధ్యమే. ఆ పనులు చేయడం మీకు తప్పనిసరి అయితే ఆ విషయం గురించి మీరు సర్జరీకి ముందుగానే మీ సర్జన్‌తో చర్చించాలి. అప్పుడు సర్జన్ తాను ఉపయోగించే సర్జికల్ టెక్నిక్‌ను మార్చుకోవచ్చు. లేదా ప్రత్యామ్నాయ ఇంప్లాంట్‌ను అమర్చవచ్చు.

**అపోహ :** వృద్ధులైన పేషంట్లలో నీ రీప్లేస్‌మెంట్ అనేది సరైన సలహా కాదు.

**నిజం :** పలు కుటుంబాలలో ఉన్న అపోహ ఇది. పేషంట్ గనుక ఆరోగ్యంగా ఉంటే 55-85 ఏళ్ల వయస్సు ఈ సర్జరీకి ఎంతో అనువైనది.

**అపోహ :** యువ పేషంట్లలో నీ రీప్లేస్‌మెంట్ సర్జరీ సూచించతగినది కాదు.

**నిజం :** ఇందులో కొంత మేరకు నిజం ఉన్నప్పటికీ అది పేషంట్ ఎలాంటి పరిస్థితిలో బాధపడుతున్నారు అనేదానిపై ఆధారపడి ఉంటుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్, కీలు తీవ్రమైన నొప్పి కలుగచేస్తున్నపుడు మాత్రం నీ రీప్లేస్‌మెంట్ సర్జరీ సిఫారసు చేయదమైనది. ఆస్టియో ఆర్థరైటిస్ తో బాధపడే యువ పేషంట్లకు ఆస్టియోటమి లేదా పార్షియల్ నీ రీప్లేస్‌మెంట్ సూచించవచ్చు. ఈ అంశంపై గల ఆప్షన్ (ఎంపిక అవకాశాల) గురించి అనుభవజ్ఞుడైన సర్జన్‌తో చర్చించండి.



**డా॥ బిజు రవీంద్రన్**
జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్
నారాయణ హాస్పిటల్

**అపోహ :** నీ రీప్లేస్‌మెంట్ 10 ఏళ్లకు మించి ఉండవు.

**నిజం :** ఇది అవాస్తవం. 10 ఏళ్ల వద్ద నీ రీప్లేస్‌మెంట్ అరిగిపోయే అవకాశం ఉంది. అంటే దాని అర్థం వారి తదుపరి జీవితంలో రివిజన్ సర్జరీ అవసరం కావచ్చు. అలాంటి సమస్యలు ఎదురైతే వాటిని క్షుణ్ణంగా పరిశీలించాల్సిన అవసరం ఉంటుంది.

**అపోహ :** హై ఫ్లెక్స్ నీ రీప్లేస్‌మెంట్ మరింత మెరుగైన కదలికలను అందిస్తుంది.

**నిజం :** ఇది వాస్తవం కాదు. పేషంట్లో, అనుభవం లేని సర్జన్లో ఉండే అతి ముఖ్యమైన అపోహ ఇది. ప్రామాణిక టోటల్ నీ రీప్లేస్‌మెంట్‌తో పోలిస్తే హై ఫ్లెక్స్ గణనీయ ప్రయోజనం కనబర్చగలదని ఏ అధ్యయనంలోనూ వెల్లడి కాలేదు. హై ఫ్లెక్స్ నీ రీప్లేస్‌మెంట్ సురక్షిత లోతైన ఫ్లెక్స్‌కు వీలు కల్పిస్తాయి. అంటే ఒక వ్యక్తి నేలపై కూర్చోవాలన్న స్క్వాట్ చేయాలన్నా కూడా అలా చేయడం సురక్షితమే అవుతుంది. అయినప్పటికి ప్రామాణిక టోటల్ నీ రీప్లేస్‌మెంట్‌తో పోలిస్తే అవి దీర్ఘకాలం మన్నుతాయనేదానికి లేదా మరింత మెరుగైన కదలికల శ్రేణిని అందిస్తుంది అనేదానికి ఎలాంటి ఆధారం లేదు.

**అపోహ :** ఖరీదైన ఇంప్లాంట్స్ మంచివి.

**నిజం :** ఇది వాస్తవం. ప్రామాణీకృత విదేశి ఇంప్లాట్ల వ్యయం ఎంతో తక్కువగానే ఉంటుంది. అంతేకాకుండా దీర్ఘకాలం పనిచేసిన ట్రాక్‌రికార్డు వాటికి ఉంది. ఆసుపత్రులు కంపెనీలచే విక్రయించబడే ఎంతో ఖరీదైన ఇంప్లాంట్లవి సుపీరియర్ (అత్యున్నత స్థాయి) డిజైన్‌తో కూడుకున్నవన్న హామీతో ఉంటాయి. మనిషి శరీరంలో ఆ ప్లాంట్స్‌ను అమర్చినప్పుడు అవి సుపీరియర్ (అత్యున్నతం) అనేందుకు తగిన విశ్వసనీయ ఆధారాలేమీ లేవు.

**అపోహ :** పార్షియల్ నీ రీప్లేస్‌మెంట్ కంటే కూడా టోటల్ నీ రీప్లేస్‌మెంట్ మెరుగైంది.

**నిజం :** పార్షియల్ నీ రీప్లేస్‌మెంట్ యొక్క ప్రయోజనం ఏమిటంటే అది సహజ కీలుతో దాంతోపాటే లిగమెంట్స్‌ను చాలా వరకూ అలాగే ఉంచుతుంది. టోటల్ నీ రీప్లేస్‌మెంట్ తో పోలిస్తే అది మరింత సహజమైనదన్న భావనను కలిగిస్తుంది. పార్షియల్ నీ రీప్లేస్‌మెంట్ సర్జరీ మరింత చిన్న కోతతో జరుగుతుంది. వేగంగా కోలుకుంటారు. ఈ టెక్నిక్‌లో బాగా అనుభవజ్ఞుడైన సర్జన్‌చే పార్షియల్ నీ రీప్లేస్‌మెంట్ సర్జరీ జరిగితే అది అత్యుత్తమంగా ఉంటుంది.

**అపోహ :** నీ రీప్లేస్‌మెంట్ తరువాత డ్రైవింగ్ సాధ్యం కాదు.

**నిజం :** ఇది పూర్తిగా అపోహ మాత్రమే నీ రీప్లేస్‌మెంట్ అనంతరం డ్రైవింగ్ ఎంతో తేలిక అవుతుంది. చాలా మంది పేషంట్లు సర్జరీ జరిగిన 6-8 వారాల్లో డ్రైవింగ్ చేయడం ప్రారంభించారు.

**అపోహ :** నీ రీప్లేస్‌మెంట్ తరువాత ఆటలు ఆడటం సాధ్యం కాదు.

**నిజం :** ఫుట్‌బాల్, హాకీ లాంటి ఇంపాక్ట్ స్పోర్ట్స్ ఆడటం వీలుకాదు. పార్షియల్ నీరీప్లేస్‌మెంట్‌తో ఎంతో మంది పేషంట్లు టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్ లాంటి ఆటలాడటం ప్రారంభించారు. టోటల్ నీరీప్లేస్‌మెంట్ సాధారణంగా పైన పేర్కొన్న ఆటలకు దూరంగా ఉండదాన్ని సూచిస్తున్నప్పటికి ఎన్నో యూరోపియన్ దేశాల్లో చాలామంది స్కీయింగ్, సైక్లింగ్, గోల్ఫింగ్, హైకింగ్ లాంటివి చేస్తున్నారు.

---

ప్రతివారం మీ డాక్టర్ ACT సిటీ ఛానల్‌లో



## హలో.. డాక్టర్ గారు నమస్తే

ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు, జబ్బుల పట్ల ప్రజలకున్న సందేహాలను, అపోహలను నివృత్తి చేసేందుకు నారాయణ హాస్పిటల్ వారు నిర్వహిస్తున్న మరో వినూత్న కార్యక్రమం "ఈవారం మీ డాక్టర్" ఈ కార్యక్రమం ప్రతి ఆదివారం సాయంత్రం 5 గంటలకు యాక్ట్ సిటీ ఛానల్ నందు ప్రసారమౌతుంది. ఇందులో వైద్యులు ప్రజలకు ఉన్న సందేహాలను తక్షణం నివృత్తి చేస్తారు. ఆ వివరాలు మీ కోసం..



| | |
|---|---|
| తేది 25-11-2018<br>డా॥ వివేక్ ప్రవీణ్ | కంటి వ్యాధుల చికిత్సా విభాగం |
| తేది 2-12-2018<br>డా॥ దొరసానమ్మ | సాధారణ వ్యాధులు చికిత్సా విభాగం |
| తేది 9-12-2018<br>డా॥ వై. శ్వేత | చర్మవ్యాధుల చికిత్సా విభాగం |
| తేది 16-12-2018<br>డా॥ ఇ. ఆనంద్ రెడ్డి | మానసిక వ్యాధుల చికిత్సా విభాగం |



స్పెషలిస్ట్ డాక్టర్ల కేరాఫ్ అడ్రస్!

అన్ని రకాల వైద్య పరీక్షలకు వన్ & ఓన్లీ డెస్టినేషన్ !!

ఇప్పుడు నెల్లూరు పొగతోటలో...

నారాయణ ఎమర్జెన్సీ కేర్ 24/7 72888 89696

# నారాయణ స్పెషాలిటి క్లినిక్స్ & డయాగ్నోస్టిక్ సెంటర్

* అన్ని స్పెషాలిటి మరియు సూపర్ స్పెషాలిటి విభాగాలలో అగ్రశ్రేణి డాక్టర్లచే వైద్యసేవలు
* అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దబడిన ల్యాబొరేటరీ
* ఇంటివద్దకే నర్సింగ్ కేర్, శాంపిల్ కలెక్షన్ మరియు మెడిసిన్ డెలివరీ
* అన్ని వేళలా అందుబాటులో ఎమర్జెన్సీ కేర్
* 24 గంటలు ఫార్మసీ సేవలు
* ప్రివెంటివ్ హెల్త్‌కేర్ చెకప్ ప్యాకేజెస్

## Day Clinics (9 am to 9 pm)



డా॥ బాసం వేణుగోపాల్
M.B.B.S., M.D., D.M (Neuro)
కన్సల్టెంట్ న్యూరో ఫిజిషియన్



డా॥ మహేష్
MBBS , MD (General Medicine)
జనరల్ ఫిజిషియన్ & షుగర్ వ్యాధి నిపుణులు



డా॥ షేక్ షంషీర్
MBBS, MS (ENT Surgeon)
చెవి, ముక్కు & గొంతు వ్యాధి నిపుణులు



డా॥ సి. ప్రేమ్ దీప్
MBBS,MD (Chest)
ఊపిరితిత్తుల వ్యాధుల నిపుణులు & స్లీప్ స్పెషలిస్ట్



డా॥ రవి భరత్
MBBS,MS (Ortho)
ఎముకలు & కీళ్ళ వ్యాధి నిపుణులు



డా॥ లక్ష్మయ్య
BDS, MDS
ప్రోస్టోడాంటిస్ట్ & ఇంప్లాంటాలజిస్ట్



నారాయణ డయాగ్నోస్టిక్ సెంటర్



24/7 ఎమర్జెన్సీ కేర్

NARAYANA MEDICAL INSTITUTIONS

## నారాయణ స్పెషాలిటి క్లినిక్స్ & డయాగ్నోస్టిక్ సెంటర్

16-2-227, గాంధీనగర్, సండే మార్కెట్ దగ్గర, పొగతోట, నెల్లూరు.

ఫోన్ : 0861-2358999, 2358912, 7288889689

---

NAC వారిచే ప్రతిష్టాత్మక గుర్తింపు పొందిన హాస్పిటల్



దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన ప్రఖ్యాతి ఇన్సూరెన్స్ క్యాష్‌లెస్ సదుపాయాలు

NABL వారి ప్రమాణాలు పాటిస్తూ వారి ఆమోదం పొందిన లాబొరేటరీలు

NARAYANA MEDICAL INSTITUTIONS

## నారాయణ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్

చింతారెడ్డిపాలెం, నెల్లూరు

పడకలు : 1,440
ప్రత్యేక విభాగాలు : 25
ఇంటెన్సివ్‌కేర్ పడకలు : 200
ఆపరేషన్ థియేటర్లు : 23
బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ, ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు

### సంప్రదించవలసిన అధికారులు

డా॥ జి. సుబ్రహ్మణ్యం (డైరెక్టర్)

డా॥ ఎస్. విజయ్ కుమార్ (కో-ఆర్డినేటర్)

డా॥ ఎస్. సతీష్ కుమార్ (సి.ఇ.ఒ / ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్)

డా॥ బిజు రవీంద్రన్ (అడిషినల్ మెడికల్ సూపరింటెండెంట్)

డా॥ డి. రామ మోహన్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్)

సి.హెచ్. భాస్కర్ రెడ్డి (ఎ.జి.ఎం)

## హాస్పిటల్‌లోని విభాగాలు

ఆదునిక పద్ధతిలో, అనుభవజ్ఞులైన వైద్యులు, వివిధ విభాగాలలో పలు సమస్యలకు అంకితభావంతో అందించే నర్సింగ్ సేవలు... ఇవే వ్యాధిగ్రస్తుని సత్వరం కోలుకునేలా చేస్తున్నాయి... నారాయణ హాస్పిటల్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయి...

### సూపర్ స్పెషాలిటీ విభాగాలు

* గుండె సంబంధిత వ్యాధులు
* గుండె శస్త్రచికిత్సలు
* మెదడు నరాల చికిత్సలు
* మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు
* కిడ్నీ వ్యాధులు
* మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్స
* ఎండో క్రైనాలజి
* ఉదరకోశ వ్యాధులు
* ఉదరకోశ శస్త్రచికిత్సలు
* ప్లాస్టిక్ సర్జరి
* నియోనెటాలజి

### స్పెషాలిటీ విభాగాలు

* సాధారణ వ్యాధులు
* శస్త్ర చికిత్సలు
* కీళ్ళు, ఎముకల చికిత్స
* అత్యవసర చికిత్స
* కాన్పులు మరియు గర్భకోశవ్యాధులు
* చిన్నపిల్లల వ్యాధులు
* కంటి వ్యాధులు
* శ్వాసకోశవ్యాధులు
* చెవి, ముక్కు, గొంతు వ్యాధులు
* చర్మవ్యాధులు
* మానసిక వ్యాధులు
* దంత వ్యాధులు
* రేడియాలజి
* అనస్థీషియా